www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక






| సంపుటి : 14 | సంచిక : 160 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 31,సోమవారం,ఆగస్టు,2026 | పేజీలు : 8+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 160 | Rangareddy | Editor : Aela.Purushotham | 31,Monday,August,2026 | Pages : 8+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


# పాలేరుకు సాగర్ వాటర్

**తాగునీటి కోసం వినియోగిస్తాం : ఎన్ఎస్పీ సీఈ వెంకటేశ్వర్లు**



కూసుమంచి, ఆగస్టు 30 (నగరనిజం): కష్టకాలంలో రైతులకు కంటితుడుపు లాంటి వార్త.. బిరబిరా కృష్ణమ్మ పరుగులీడుతుంటే అన్నట్లుగా.. నాగార్జున సాగర్ నుంచి పాలేరు జలాశయం కు కృష్ణా వాటర్ పరుగులు పెడుతూ వచ్చేస్తున్నాయి.. గత రెండు రోజుల క్రితం నాగార్జున సాగర్ (చీఖ్రుతీయబఋ ఝఖ్రుతీ) ఎడమ కాలువ నుంచి కృష్ణమ్మ నీటిని అధికారులు విడుదల చేశారు. ఆ నీరు శనివారం అర్ధరాత్రి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం కు చేరుకున్నాయి.సాగర్ నుంచి 3500క్యూసెక్కుల నీటిని ఎడమకాలువకు విడుదల చేస్తున్నారు. దీంతో పాలేరు జలాశయం నీటిమట్టం గంట గంటకు పెరుగుతుంది. 23అడుగుల పూర్తి స్థాయి నీటిమట్టంకు గాను శనివారం రాత్రి వరకు 15అడుగుల

6

# సామాన్యుడి బతుకు ఛిన్నాభిన్నం

**దేశంలోనే అత్యధికంగా తెలంగాణ ద్రవ్యోల్బణం 6.36 శాతం**

**తలక్రిందులవుతున్న వంటింటి బడ్జెట్**

**కళ్లప్పగించి చూస్తున్న సర్కారు**

'ఆదాయం పెరగలేదు.. కానీ ఖర్చు లు మాత్రం ఆకాశాన్ని అంటుతున్నాయి.. గతంలో నెలకు రూ.5 వేలతో ఇల్లు గడిచేది. ఇప్పుడు రూ.9 వేలు పెట్టినా సరుకులు సరిపోవడం లేదు. నూనె కొనాలంటేనే భయమే స్తున్నది. పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి కిరాయిలు ఒకవైపు.. వంటింటి ఖర్చులు మరో వైపు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతు బజార్ల ద్వా రా రాయితీపై నిత్యావసరాలు అందించాలి'.. ఇది ఓ మధ్య తరగతి గృహిణి ఆవేదన.రాష్ట్రంలో సామాన్యుడి బతుకు దినదిన గండంగా మారుతున్నది. ఒకవైపు పెరగని ఆదాయం, మరోవైపు భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు మధ్య మధ్యతరగతి జీవి వెన్ను విరుస్తున్నాయి. మార్కెట్‌కు వెళ్తే ఏ వస్తువు ముట్టుకున్నా షాక్ కొడుతున్నది.కేంద్ర గణాంకాల శాఖ విడుదల చేసిన తాజా నివేదికల ప్రకారం దేశవ్యాప్తంగా రిటైల్ ద్రవ్యోల్బణం సగటున 4.45శాతంగా నమోదైతే, తెలంగాణలో అది ఏకంగా 6.36 శాతా నికి చేరి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ముఖ్యంగా ఆహార ద్రవ్యోల్బణం 5.52 శాతం దాటడంతో వంటగది బడ్జెట్ పూర్తిగా నియంత్రణ తప్పి సామాన్యుడి ఆక్రందనలు మిన్నంటుతున్నా యి. గడిచిన రెండేళ్ల కాలం గా మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరిగిన తీరును పరిశీలిస్తే సామాన్యుడిపై పడిన భారం ఎంతో స్పష్టమవుతున్నది.

**ఎందుకీ ధరల మంట?**

దేశంలోనే అత్యధికంగా వంటనూనెల ధరలు తెలంగాణలో నే పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతోపాటు స్థానిక పన్నుల భారం ఇందు కు కారణమని తెలుస్తున్నది. కూరగాయలు, ఉల్లిగడ్డలు, పప్పు ధాన్యాల కోసం తెలంగాణ ఎక్కువగా ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రలపై ఆధారపడుతున్నది. రవాణా చార్జీలు పెరగడం వల్ల ఇక్కడి కి వచ్చేసరికి ధరలు రెట్టింపవుతున్నా యి. మరోవైపు అకాల వర్షాలు, నిలకడలేని వాతావరణం వల్ల స్థానిక తోట లు, పంటల దిగుబడి దారుణంగా పడిపోయింది. దీంతో మార్కెట్‌కు సరుకు రాక కృత్రిమ కొరత ఏర్పడుతున్నది.

**ప్రభుత్వ తక్షణ కర్తవ్యం ఏమిటీ?**

ధరల నియంత్రణకు ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా మూడు అంచెల్లో యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. మార్కెట్‌లో కృత్రిమ కొరత సృష్టించి, ధరలు పెంచే బ్లాక్ మార్కెట్, హోర్డింగ్ వ్యాపారులపై పౌరసరఫరాల శాఖ, పోలీసులతో ప్రత్యేక టాస్క్‌ఫో ర్స్ ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు చేపట్టా




లి.మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల నుంచే కూరగాయలు, ఉల్లిగడ్డలు సేకరించి నగరాలు, పట్టణాల్లోని మొబైల్ వ్యాన్ల ద్వారా ప్రభుత్వమే సబ్సిడీ ధరలకు ప్రజలకు విక్రయించాలి. కేవలం బియ్యం మాత్రమే కాకుండా, విపరీతంగా ధరలు పెరిగిన వంటనూనె, కందిపప్పు, చక్కెరను రేషన్ కార్డుదా రులందరికీ రాయితీధరలపై తక్షణమే పంపిణీ చేయాలి.

**మార్కెట్ నియంత్రణ వ్యూహాలు**

నిత్యావసరాల ధరలు అకస్మాత్తుగా పెరిగినప్పుడు మార్కెట్‌ను సమతుల్యం చేయ డానికి ప్రభుత్వం ప్రత్యేక నిధిని కేటాయించాలి. ధరలు పెరిగినప్పుడు ఈ నిధితో పొ రుగు రాష్ట్రాల నుంచి సరుకును కొనుగోలు చేసి స్థానిక మార్కెట్‌లో తక్కువ ధరకు విడుదల చేయాలి. ఇతర రాష్ట్రాల నుంచి దిగుమ తి చేసుకునే నిత్యావసర వస్తువులపై స్థానిక పన్నులను తాత్కాలికంగా తగ్గించడం ద్వారా రిటైల్ మార్కెట్‌లో ధరలు దిగివస్తాయి.

**దీర్ఘకాలిక స్వయంసమృద్ధి చర్యలు**

కూరగాయలు, పప్పుధాన్యాల కోసం ఇతర రాష్ట్రాలపై ఆధారపడట్టాన్ని తగ్గించడానికి రాష్ట్రంలోనే కూరగాయల క్లస్టర్లు, పప్పు ధాన్యాల సాగును భారీగా ప్రోత్సహించాలి. పంటల దిగుబడి ఎక్కువగా ఉన్నప్పుడు అవి వృథాకాకుండా, కొరతలో వాడుకునేలా ప్రతి నియోజకవర్గ కేంద్రం లో శీతలీకరణ గిడ్డంగులను నిర్మించాలి. అప్పుడే ధరలు అకస్మాత్తుగా పెరగకుండా కాపాడుతుంది.

# పర్యావరణ సవాళ్లకు

## ఏఐ సాంకేతికతతో పరిష్కారం

**విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏఐ సాంకేతికత, వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక సెషన్**

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 30 (నగర నిజం) : ప్రస్తుత పర్యావరణ సవాళ్లను ఎదుర్కోవడంతో పాటు సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత ఎంతగానో దోహదపడుతుందని ఆశ్రిత ఇన్‌స్టిట్యూట్ ఫర్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ (ఏఐడబ్ల్యూఎంఆర్), ఆశ్రిత బయో ఫౌండేషన్ సంస్థల వ్యవస్థాపకులు, డైరెక్టర్ సుశాంత్ గాదే అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం 'స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ హ్యుమానిటీస్' కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో 'ఆర్టిఫిషియల్



ఇంటెలిజెన్స్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ మానిటరింగ్ అండ్ వేస్ట్ మేనేజ్‌మెంట్' అంశంపై ప్రత్యేక అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ

6

# ప్రత్యేక సమగ్ర సవరణ వేగవంతం

హైదరాబాద్, ఆగస్టు 30 (నగర నిజం): ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నోటీసుల పంపిణీని వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు. నోటీసులు అందజేసిన రోజు నుంచి ఏడు రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ చేపట్టాలని తెలిపారు. ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ నిర్వహించడంతోపాటు, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు.అనామలీస్, నో మ్యాపింగ్ జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని సూచించారు. క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సంబంధిత వ్యక్తులు సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీగా నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం




నియమించిన ఏఈఆర్ఓలకు అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, ప్రక్రియ వేగవంతానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కొత్తగా విధుల్లో చేరిన సిబ్బందికి సోమవారం వరకు అవసరమైన శిక్షణ అందించి, శిక్షణ అనంతరం బుధవారం నుంచి క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఫారమ్‌లకు సంబంధించిన ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయడంతోపాటు మండల స్థాయి వరకు పనులను సమన్వయంతో పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.ఏఈఆర్ఓ కార్యాలయాల పరిధిలో క్లస్టర్ స్థాయిలో సిబ్బందికి బాధ్యతలు కేటాయించి, అవసరమైన ప్రాంతాల్లో అదనపు బృందాలను ఏర్పాటు చేసి కార్యాలయం నుంచి పనులను పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. పోలింగ్ స్టేషన్ల పరిధిలో అవసరమైన సమన్వయం, బాధ్యతల కేటాయింపుపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి





- తెలంగాణలో 42 రైల్వే స్టేషన్లు అభివృద్ధి
- దివ్యాంగులకు ఆధునిక వసతులు
- ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలందిస్తాం
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 నగర నిజం** :వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి.ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు..ఆదివారం స్థానిక వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న ఆధునీకరణ పనులను కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి పరిశీలించారు. స్టేషన్ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణతో పాటు తెలంగాణలోనే 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి ఆధ్వర్యంలో కవచ్ టెక్నాలజీ ద్వారా ప్రమాదాల నివారణకు దోహదపడుతుందన్నారు. బుల్లెట్ ట్రైన్ మన తెలంగాణకు వస్తే దేశంలోనే ప్రథమ స్థానంలో తెలంగాణ నిలుస్తుందన్నారు. బుల్లెట్ ట్రైన్ నడవడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా నివారించవచ్చు అన్నారు. వికారాబాద్ రైల్వే స్టేషన్ 27 కోట్ల తో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. వికారాబాద్ రైల్వే స్టేషన్ నుండి ప్రయాణికులు ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా ప్రయాణించగలుగుతారన్నారు.వికారాబాద్ స్టేషన్ లో ఫోర్ విల్లర్ పార్కింకింగ్ 50కి పెంచడం జరిగిందన్నారు. టు వీలర్ పార్కింకింగ్ 150కి పెంచడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్.2 లిఫ్టులు. మరియు క్యాంటీన్ దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం చివరి వరకు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అండర్ బ్రిడ్జి సమస్యలు తొలగించడం కొరకు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి సెంట్రల్ రైల్వే మినిస్టర్ గారితో సమస్య పరిష్కరిస్తామన్నారు. అతి తక్కువ కాలంలోనే నేషనల్ హైవే పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. ప్రయాణికులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణలో రైల్వే రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునీకరణ పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు.అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, రైల్వే డివిజనల్ మేనేజర్ సికింద్రాబాద్ ఆర్. గోపాలకృష్ణ, అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, బిజెపి రాష్ట్ర సెల్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, రమేష్, కేయస్.రత్నం, ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, అధికారులు, పాల్గొన్నారు.










# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి..

- అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్
- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి హామీ ఇచ్చింది వాస్తవమేనన్న టీపీసీసీ చీఫ్
- రాజకీయ సమీకరణాల వల్లే పదవి ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని వెల్లడి
- సెప్టెంబర్ నాటికి పార్టీలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ధీమా
- అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీపై వచ్చే నెలలో స్పష్టత
- కాంగ్రెస్ ఒక మహాసముద్రమని, అభిప్రాయాలు చెప్పే స్వేచ్ఛ ఉంటుందని వ్యాఖ్య



**హైద్రబాద్,నగరనిజం:** తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత పరిణామాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చింది నిజమేనని ఆయన అంగీకరించారు. అదే సమయంలో, పార్టీలో నెలకొన్న చిన్న చిన్న అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలన్నీ సెప్టెంబర్ నాటికి కొలిక్కి వస్తాయని స్పష్టం చేశారు.పార్టీలోని నాయకుల అసంతృప్తిపై మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. అయితే, అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని, అయితే కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా ఆలస్యం జరిగిందని వివరించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓపిక చాలా అవసరమని ఆయన సూచించారు.మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి నేతల విషయంలో నెలకొన్న వివాదాలపై అడిగినప్పుడు, ఆ అంశాలను పార్టీ అధిష్ఠానం చూసుకుంటోందని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని, సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.సెప్టెంబర్ నెలలో పార్టీలోని సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారమవుతాయని, నాయకుల అసంతృప్తి తొలగిపోతుందని, నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్ చేసిన ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణపై చర్చ ఊపందుకుంది. సెప్టెంబర్‌లో జరగబోయే కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమనే ఊహాగానాలు బలపడ్డాయి.

# ప్రధాని మోదీకి అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం చేసిన ఉజ్బెకిస్థాన్

**హైద్రబాద్,నగరనిజం:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. మధ్య ఆసియా దేశమైన ఉజ్బెకిస్థాన్ తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' ఆర్డర్‌తో ఆయన్ను సత్కరించింది. ఆదివారం తాష్కెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ ఈ పురస్కారాన్ని మోదీకి ప్రదానం చేశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది.ఈ పురస్కారంతో, ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న భారత నేతగా తన రికార్డును మరింత పదిలం చేసుకున్నారు. ఇప్పటివరకు



ఆయన 30కి పైగా ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలు, గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. గత జులైలోనే ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆ దేశ అత్యున్నత పురస్కారం 'బింటాంగ్ ఆదిపుర్న'ను మోదీకి బహూకరించిన విషయం తెలిసిందే.రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని మోదీకి తాష్కెంట్‌లో ఘన స్వాగతం లభించింది. అధ్యక్షుడు మిర్జియోయెవ్ స్వయంగా మోదీకి స్వాగతం పలికారు. అనంతరం ఇరు నేతల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ వెంకటేష్ గౌడ్.




**మొయినాబాద్, ఆగస్టు 30 (నగర నిజం):** గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని బాకారం గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తెలిపారు. మొయినాబాద్ మండలం బాకారం గ్రామం పంచాయతీ ఆవరణలో ఆదివారం లిమ్స్ న్యూరో కార్డియో ఆసుపత్రి ఆధ్వర్యంలో రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పేద ప్రజలు తమకు జబ్బులు వస్తే కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లలేని పరిస్థితి ఉంటుందని, అలాంటిది కార్పొరేట్ ఆసుపత్రి వారే స్వయంగా గ్రామీణ ప్రాంతాలకు వచ్చి వైద్యం చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఉచిత వైద్య పరీక్షలు ఉచిత రక్త పరీక్షలు అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు నిర్వహించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. రోగులకు న్యూరాలజీ కార్డియాలజీ ఆర్థోపెడిక్, ప్రసూతి సేవలు, యూరాలజీ, చర్మవ్యాధి కంటి వ్యాధి తదితర వ్యాధులకు తమ ఆసుపత్రిలో చికిత్స అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ సుధాకర్ యాదవ్ గ్రామ ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, ఉమారాణి బిక్షపతి గౌడ్, కొండకళ్ళ అమృతఎల్లయ్య, మరియు బిక్షపతి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, వి.బి.కె వడ్ల మీనాక్షి, ఆశావర్కర్లు వడ్ల స్వప్న, అనిత, నిర్మల మరియు గ్రామస్థుల తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయతకు ప్రతీకగా రాఖీ వేడుకలు

- బీజేపీ నాయకులు, నాగోల్ సీఐకి రాఖీ కట్టిన దావనూరి మమత






**ఎల్బీనగర్, ఆగస్టు 30:** రక్షాబంధన్ సందర్భంగా నాగోల్‌లో ఆత్మీయ రాఖీ వేడుకలు నిర్వహించారు. బీజేపీ నాగోల్ డివిజన్ ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ దావనూరి మమత బీజేపీ జీఎస్ఐ ప్రెసిడెంట్ ఎర్ర వినోద్, నాగోల్ సీఐ మక్బూల్ జానీలను కలిసి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని పరస్పరం ఆప్యాయతను పంచుకున్నారు. సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం, మహిళల పట్ల రక్షణ భావన మరింత బలపడాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# అయ్యప్ప ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షల సిమెంట్ విరాళం



**వనపర్తి జిల్లా కొత్తకోట, ఎర్రమన్ను బాలరాజు, 30- (నగర నిజం):** కొత్తకోట పట్టణంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు రావుల కరుణాకర్ రెడ్డి ఆదివారం సందర్శించారు. ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రావుల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కేవలం ఒక కట్టడం కాదని, ఒక తరానికి భక్తిని, మరో తరానికి సంస్కృతిని అందించే పవిత్ర కార్యమని అన్నారు. ఆలయ నిర్మాణంలో తన వంతు భాగస్వామ్యంగా మొదటి స్లాబ్‌కు అవసరమైన 1,600 బస్తాల సిమెంట్‌ను, దాదాపు రూ.5 లక్షల విలువైన సిమెంట్‌ను పూర్తిగా తానే సమకూరుస్తానని ప్రకటించారు. ఈ మహత్కార్యంలో తన వంతు సహకారం అందించడం దైవ సేవలో భాగస్వామ్యం కావడమేనని, ఇది సాక్షాత్తు భగవంతుని కృపగా భావిస్తున్నానని తెలిపారు.అనంతరం ఆలయ నిర్మాణానికి సంబంధించిన సిమెంట్‌ను అయ్యప్ప సేవా సమితి ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు ధూపం నాగరాజు, పొగాకు అనీల్ కుమార్, సత్యం సాగర్, భీమ కిషోర్, వేముల సుధాకర్ రెడ్డి, ఉమా మహేశ్వర రెడ్డి, వారణాసి సతీష్, కౌన్సిలర్ సంజీవ్, రాజశేఖర్, చందు, కృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరఫున అర్చకులు జంగం నటరాజ్, అనీల్ స్వామి శాలువాతో రావుల కరుణాకర్ రెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## శంషాబాద్ నుండి చలో ఢిల్లీకి బయలుదేరిన సీపీఐ నేతల బృందం

- సెప్టెంబర్ 1న ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా ప్రజా సమస్యల పరిష్కారానికై సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా
- ధర్నాలో పాల్గొనేందుకు బయలుదేరిన కామ్రేడ్లు నర్రాగిరి, రాచమల్ల యాదగిరి తదితర నేతలు





**రాజేంద్రనగర్, ఆగస్టు 30 (నగరనిజం ప్రతినిధి)** దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా సెప్టెంబర్ 1న తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు గాను రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు సీపీఐ నేతల బృందం హస్తినకు బయలుదేరి వెళ్ళింది. ఈ మేరకు ఆదివారం నాడు శంషాబాద్ విమానాశ్రయం నుండి ఢిల్లీ యాత్రకు బయలుదేరారు ఆ పార్టీ నేతలు నర్రా గిరి, రాచమల్ల యాదగిరి, గిలక రాజు తదితరులు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా సెప్టెంబర్ 1వ తేదీన మోడీ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా ఆందోళన కార్యక్రమానికి సీపీఐ జాతీయ నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జంతర్ మంతర్ వేదికగా తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి కమ్యూనిస్టు నేతలు ఢిల్లీకి బయలుదేరుతున్నారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్ కు చెందిన ఆ పార్టీ కార్యదర్శి నర్రాగిరి, పార్టీ జిల్లా నేత రాచమల్ల యాదగిరి, గిలక రాజు తదితర నేతల బృందం శంషాబాద్ విమానాశ్రయం నుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సెప్టెంబర్ 1వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికగా సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నర్రా గిరి తెలిపారు.

### అసంపూర్తిగా నిలిచిన రెండు ఇళ్ల నిర్మాణాలకు సిమెంట్ అందజేత



**కల్వకుర్తి, ఎర్రమన్ను బాలరాజు, 30– (నగర నిజం):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు గాంధీనగర్‌లో ఆర్థిక ఇబ్బందులతో అసంపూర్తిగా నిలిచిపోయిన రెండు కుటుంబాల ఇళ్ల నిర్మాణాలకు బీఆర్ఎస్ నాయకులు సహాయం అందించారు. గాంధీనగర్‌కు చెందిన నరసింహ చారి, శ్రీనివాస్ చారి కుటుంబాలు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకునేందుకు సిమెంట్ కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని 14వ వార్డు కౌన్సిలర్ బావాండ్ల మంజుల మధు, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు దృష్టికి తీసుకెళ్లారు. వారు ఈ విషయాన్ని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఉప్పల వెంకటేష్ రెండు కుటుంబాల ఇళ్ల నిర్మాణం కోసం 100 బ్యాగుల సిమెంట్‌ను అందజేశారు. తమ ఇళ్ల నిర్మాణానికి సహాయం చేసిన ఉప్పల వెంకటేష్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు దారమోని గణేష్, గాంధీనగర్ కాలనీకి చెందిన బ్రహ్మాచారి, శేఖర్, చోటు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ్వరుడి కృపతో మానస సరోవర యాత్ర పూర్తి చేసుకున్నాం






- డీఆర్డిఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి
- సతీష్ రెడ్డి తో పాటు నేపాల్ నుండి హైదరాబాద్ చేరుకున్న యాత్రికుల బృందం
- ఇటీవల కైలాస్ మానస సరోవర్ యాత్రకు వెళ్లి నేపాల్ వరదల్లో చిక్కుకున్న సతీష్ రెడ్డి తో పాటు 31 మంది యాత్రికుల బృందం
- ఎమ్మెస్ రామారావు ట్రస్ట్ ద్వారా కైలాస్ మానస సరోవర్ యాత్రకు వెళ్లిన యాత్రికుల బృందం
- శంషాబాద్ విమానాశ్రయంలో నేపాల్ అనుభవాలను మీడియాతో పంచుకున్న సతీష్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఆగస్టు 30 (నగరనిజం ప్రతినిధి):** పరమేశ్వరుడి కృపతో తాము నేపాల్ వరదల్లో చిక్కుకోకుండా బయటపడ్డామని, దేవుడి దయతో కైలాస మానస సరోవర యాత్రను దిగ్విజయవంతంగా పూర్తి చేసుకున్నామని డీఆర్డీఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నుండి బయలుదేరిన 31 మంది యాత్రికుల బృందం ఎలాంటి ఆటంకాలు లేకుండా కైలాస మానస సరోవర యాత్ర పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల ఎమ్మెస్ రామారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో డీఆర్డీఓ మాజీ చైర్మన్ 31 మంది యాత్రికుల బృందం హైదరాబాద్ నుండి నేపాల్ మీదుగా కైలాస మానస సరోవర్ యాత్రకు బయలుదేరి వెళ్ళింది. అయితే కైలాస మానస సరోవర్ యాత్ర కొనసాగుతున్న తరుణంలోనే నేపాల్ లో అనూహ్యంగా సంభవించిన వరద ముప్పులో చిక్కుకొని దాదాపు 350 మందికి పైగా జనం ప్రాణాలు విడిచారు. ఇందులో దేశ విదేశాల నుండి కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లిన పలువురు యాత్రికులు సైతం ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు తెలుగు రాష్ట్రాలకు చెందిన వందలాదిమంది యాత్రికులు సైతం కైలాస మానస సరోవర్ యాత్రకు బయలుదేరి వెళ్లి వరద గుప్పిట్లో చిక్కుకున్నారు. ఈ ఘటనలో ఇప్పటివరకు కొందరి ఆచూకీ కూడా లభించలేదు. అయితే హైదరాబాద్ నుండి ఎమ్మెస్ రామారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లిన సతీష్ రెడ్డి సహా 31 మంది యాత్రికుల బృందం ఆదివారం నాడు క్షేమంగా నేపాల్ నుండి హైదరాబాద్ చేరుకుంది. కైలాస మానస సరోవర్ యాత్రను దిగ్విజయవంతంగా పూర్తి చేసుకున్న వీరు... టిబెట్ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడిన డీఆర్డీఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి.... నేపాల్ అనుభవాలను మీడియాతో పంచుకున్నారు. అదృష్టవశాత్తు పరమశివుడి కృపతో తామంతా కైలాస మానస సరోవర యాత్రను దిగ్విజయవంతంగా పూర్తి చేసుకున్నామని సతీష్ రెడ్డి ప్రకటించారు. నేపాల్ వరద ముప్పులో వందలాది మంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. నేపాల్ వరదల్లో గల్లంతయిన వారంతా క్షేమంగా ప్రాణాలతో ఇంటికి చేరుకోవాలని సతీష్ రెడ్డి ఆకాంక్షించారు. తామంతా క్షేమంగా నేపాల్ దాటుకొని కైలాస్ మానస సరోవర్ కు చేరుకొని అక్కడ గిరి ప్రదక్షిణ చేసినట్లు ఆయన వివరించారు.



## రోడ్డు ప్రమాద బాధితునీకి వెస్సో సహాయం



**హైద్రాబాద్ ఆగస్ట్ 30;** రోడ్డు ప్రమాద బాధితునీకి వెస్సో సహాయం అందించి దాతృత్వాన్ని చాటుకుంది. నిజామాబాద్ జిల్లా నందిపేట కు చెందిన ఎల్లేటి శివ శంకర్ (30) రోజువారీ వేతనానికి కర్ర పని చేస్తూ ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో బైక్ పై నుండి పడిపోవడంతో ఆతని తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి. ఆయన కుటుంబం వైద్య చికిత్స కోసం రెండు లక్షలు ఖర్చు చేసింది. రోజు రోజుకూ పెరుగుతున్న వైద్య ఖర్చులను భరించడం కుటుంబానికి కష్టంగా మారింది. కుటుంబానికి ఏకైకసంపాదనాపరుడైన శివశంకర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో, ఆ కుటుంబం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది! వైద్య ఖర్చులను భరించలేని పరిస్థితిలో కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించమని వెస్సో ట్రస్ట్ ను అభ్యర్థించారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో బాధితుని తల్లి యమునకు 56,660 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్టు అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూమానవతా దృక్పథం తో స్పందించి, శివ శంకర్ వైద్య చికిత్సకు సహాయం అందించిన గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడికి రాఖీ కట్టిన ప్రేమలత పల్లయ్య





**గద్వాల జిల్లా అలంపూర్, ఎర్రమన్ను బాలరాజు, 30– (నగర నిజం):** రక్షాబంధన్ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు ప్రేమలత పల్లయ్య ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా ఆత్మీయత, సోదరభావానికి ప్రతీకగా ప్రేమలత పల్లయ్య రాఖీలు కట్టారు. అనంతరం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల మధ్య ఉండే ఆప్యాయత, సోదరభావం రాజకీయాలకు అతీతంగా కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు.

# సెప్టెంబర్ 9న చలో వరంగల్.. ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలి



**వనపర్తి ఈఎర్రమన్ను బాలరాజు, 30 (నగర నిజం):** అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇన్‌చార్జి కొమ్మువారి మస్తాన్ మాదిగ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. పానగల్ మండలంలోని ఓ ప్రైవేట్ హాల్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి మీసాల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పెరుమాళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా కొమ్మువారి మస్తాన్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గంధం లక్ష్మయ్య మాదిగ హాజరై మాట్లాడారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరిగే జాతీయ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన మండల కమిటీ సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు. సామాజిక, ఆర్థిక అసమానతలపై భవిష్యత్‌లో ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

### పానగల్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

అనంతరం ఎమ్మార్పీఎస్ పానగల్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఆది ప్రభాస్ మాదిగ, అధికార ప్రతినిధిగా గంధం రాములు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా చింతకుంట మధు, ఉపాధ్యక్షులుగా బారీమాములు మాదిగ, పుట్టపాక రాముడు, కోశాధికారిగా కిరణ్ మాదిగ, కార్యదర్శిగా కొత్తపేట భాస్కర్ మాదిగలను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ సలహాదారు గంధం గట్టయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ వనపర్తి జిల్లా కో-ఇన్‌చార్జి మొలకలపల్లి పరుషరాముడు మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు వంగాలి నాగరాజు మాదిగ, పుట్టపాక అజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సామాజిక మాధ్యమాల ఇన్‌చార్జి దయ్యపు రవివర్మ మాదిగ, బి. మైబూస్ మాదిగ, పి. మహేష్ మాదిగ, పి. కురుమూర్తి మాదిగ, డి. రాజు మాదిగ, శ్రీ సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి జిల్లా పెబ్బేరు, ఎర్రమన్ను బాలరాజు, 30– (నగర నిజం):** పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెబ్బేరు మున్సిపాలిటీ 10వ వార్డుకు చెందిన చింతకాయల భీముడు అక్క కుమారుడి వివాహ వేడుకకు వారి నివాసంలో హాజరైన చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం చెలిమిల గ్రామానికి చెందిన మంగలి శీను కుమారుడి వివాహం ఎస్ఎల్వీ కళ్యాణ మండపంలో జరగగా, వేడుకకు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన బాలరాజు శెట్టి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, రణధీర్ రెడ్డి, రాములు యాదవ్, శివ, వినయ్, వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం





**వనపర్తి జిల్లా పానుగల్ మండలం, ఎర్రమన్ను బాలరాజు, 30- (నగర నిజం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పానుగల్లు మండలం రాయినిపల్లి గ్రామపంచాయతీకి చెందిన కొమ్ముల రాములమ్మ, కొమ్ముల శేషయ్య నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. లబ్ధిదారుల ఆహ్వానం మేరకు వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, సర్పంచ్ హేమాద్రి నాయుడు, మండల నాయకులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి యజమానులను, సర్పంచ్‌ను మండల నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ సొంతింటి కలను సాకారం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమలాంటి నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి భరోసా లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పానగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ నాయుడు, మాజీ జడ్పీటీసీ రవి, మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ యాదవ్, వాల్మీకి నాయుడు, పీఏసీఎస్ డైరెక్టర్ ఉస్మాన్, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, ఉప సర్పంచ్ ఎల్లస్వామి, వార్డు సభ్యులు వై. లాలయ్య, కొమ్ముల నరసింహ, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ కొమ్ముల రాముడు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్గ పోరాట దృక్పథంతోనే కుల నిర్మూలన

- మతోన్మాద పాలకుల వల్ల దేశంలో పెరుగుతున్న అసమానతలు
- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 నగర నిజం:** ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థను పరిష్కరించడానికి,కుల నిర్మూలన సాధించడానికి వర్గ పోరాట దృక్పథం ఒక్కటే మార్గమని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు అన్నారు ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రం లో సీఐటీయూ జిల్లా ఆఫీస్ లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కెవిపిఎస్ వికారాబాద్ జిల్లా స్థాయి సామాజిక ఉద్యమ శిక్షణా తరగతులలో ఆయన కులం వర్గం అనే అంశంపై క్లాస్ బోధించారు. కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు.

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ వర్గ పోరాటం ఒక్కటే సమాజ మార్పుకు చోదక శక్తిగా ఉంటుందన్నారు. ఒక కులాన్ని మరొక కులంతో ఘర్షణ పడితే పీడిత వర్గఐక్యతకు ఆటంకం కలుగుతుందన్నారు అన్ని కులాల్లోని పీడిత వర్గం ఒకటైతే సమాజం మార్పుకు సంఘటితశక్తి వస్తుందన్నారు కుల సమస్యను కూడా కులంతో పరిష్కరించలేమన్నారు కుల సమస్యను సైతం వర్గ పోరాట దృక్పథం తోనే పరిష్కరించబడుతుందన్నారు సమాజంలో పెరుగుతున్న అన్ని రకాల అసమానతలను తొలగించడానికి వర్గ పోరాటం ఒక్కటే ఏకైక ఆయుధమని చెప్పారు సామాజిక రంగంలో వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న అణిచివేత కుల పీడనను అంతం చేయడానికి అన్ని కులాలలోని పీడిత వర్గం ఐక్యంగా కుల సమస్యపై వివక్ష అసమాన తలపై సమైక్యంగా ఉద్యమాలు చేపట్టాలన్నారు కుల సమస్య అంటే కేవలం దళితుల సమస్యగా చూడకూడదని అది దేశం సమస్యగా చూడాలని చెప్పారు నేటికీ భూమి చదువు అన్నింటికీ మెజారిటీ ప్రజలుగా ఉన్న శూద్రులు దళితులు దూరం చేయబడ్డారని చెప్పారు. హిందువులందరూ బంధువులు అని పేర్కొనబడే ఆర్ఎస్ఎస్ విహెచ్పి బజరంగ్దళ్ సంస్థలు అట్టడుగు వర్గాలకు జరుగుతున్న అన్యాయంపై ఏ ఒక్కనాడు అయినా నోరు తెరిచారా అని ప్రశ్నించారు. దళితులను గుడిలోకి రానీయకుండా అనేక రూపాల వివక్ష కొనసాగుతుంటే కుల వ్యవక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా ఏనాడైనా సంఘ్ పరివార్ శక్తులు వాటికి వ్యతిరేకంగా కృషి చేశాయా? అని ప్రశ్నించారు. బీజేపీ 12ఏండ్ల కాలంలో దళితులపై దాడులు దౌర్జన్యాలు 300 రేట్లు పెరిగాయని చెప్పారు ఎన్ సి ఆర్ బి లెక్కల ప్రకారం ఏడాదికి లక్ష ఇరవై వేల దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు దేశ వ్యాప్తంగా నెలకు పదివేల దౌర్జన్యాలు జరుగుతున్నాయని చెప్పారు బిజెపి అధికారంలోకి వచ్చాక దళితుల బ్రతుకులలో అభద్రత అశాంతి పెరిగిందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని నీరుగార్చడానికి కేంద్ర బీజేపీ సర్కార్ నీతి అయోగ్ ద్వారా దళితులకు బడ్జెట్ దక్కనీయకుండా చేసిందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేయడమే కాకుండా విబిజి రాంజీ బిల్లు అమలు చేయడం ద్వారా కోట్లాదిమంది దళితుల నోటికాడ బుక్క లాక్కుందని చెప్పారు ఇటీవల దేశవ్యాప్తంగా విద్యార్థి యువతరం నియంత మనువాద పాలనకు వ్యతిరేకంగా సాగించిన సమరం దేశంలో విద్యార్థి యువతరం అందరికీ స్ఫూర్తినిస్తుందన్నారు నియంత ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరిగిన పోరాటానికి తలవంచక తప్పలేదని అన్నారు విద్యార్థి ఉద్యమాన్ని అనేక రకాలుగా అప్రతిష్టపాలు చేయడం అబద్ధాలు అసత్యాల ద్వారా పక్కదోవ పట్టించడానికి ప్రయత్నించినప్పటికీ మొక్కవోని దీక్షతో కేంద్రం మెడలు వంచేంతవరకు సాగించిన పోరాటం ఈ తరం చేసిన మరో స్వాతంత్ర పోరాటం అని గుర్తు చేశారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఇది విద్యార్థి యువతరం విజయంగా పేర్కొన్నారు రాబోయే రోజులలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని పూర్తిగా రద్దు చేసే వరకు నీటి పరీక్షను రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి తెచ్చేంత వరకు విద్యార్థి యువజనలు ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల ఇస్తామన్న మాట నీటి మూటగా మారిందని భవిష్యత్తులో ఉద్యోగాల కల్పన కోసం యువతరం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. పల్లెల్లో ప్రశాంతంగా జీవనం సాగించే పేదలలో మత ఘర్షణలు కుల గర్షణలు సృష్టించి తమ పబ్బం గడుపుకోవడానికి కొన్ని రాజకీయ శక్తులు కుట్రలు చేస్తాయని వారి ట్రాప్ లో పడకుండా పేదలు ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించామని చెప్పారు. ఆ పోరాటాల ఫలితంగా నేడు దళితులలో చైతన్యం పెరిగిందన్నారు అగ్రకుల ఆధిపత్యశక్తులను ఎదుర్కొనే ధైర్యం వచ్చిందని చెప్పారు వికారాబాద్ ప్రాంతంలో నేటికీ కులవివక్ష అంటరానితనం కొనసాగుతుందని చెప్పారు కులవివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా బలమైన సామాజిక ఉద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ తరగతులలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్,ఆంజనేయులు, మాణిక్యం,మంజునాథ్, కమల్,లక్ష్మి, వెంకటయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య,ప్రశాంత్, అరుణ్ కుమార్ తదితరులు పపాల్గొన్నారు.

## తుపాకులపల్లిలో విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం

- ఖరాబైన 10 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 15 కేవీ ఏర్పాటు.
- ముందస్తు చర్యగా అదనంగా 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు.
- పర్కిబండ సర్పంచ్ ఠాకూర్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్.



**మెదక్ బ్యూరో: నగర నిజం :** మనోహరాబాద్ మండలం తుపాకులపల్లి, పర్కిబండ గ్రామపంచాయతీ పరిధిలోని తుపాకులపల్లి మధిర గ్రామంలో 10 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఖరాబై విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పర్కిబండ సర్పంచ్ ఠాకూర్ మోతిబాయి లక్ష్మణ్ సింగ్ వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఏఈతో మాట్లాడి 15 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. అదేవిధంగా తుపాకులపల్లి గ్రామంలో తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా అదనంగా 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా తెప్పించారు. దీంతో గ్రామ ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిమ్మల మహేష్, 7వ వార్డు సభ్యుడు నిమ్మల మల్లేష్ యాదవ్, యువత, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. "ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వమే మా బాధ్యత" అని పంచాయతీ ప్రతినిధులు తెలిపారు.

## మహమ్మదాపూర్ హైస్కూల్ గ్రంథాలయానికి పుస్తకాలు అందజేసిన డాక్టర్ చింతకుంట కిరణ్ కుమార్





**వనపర్తి జిల్లా పానుగల్ మండలం, ఎర్రమన్ను బాలరాజు, 30- (నగర నిజం):** పానుగల్లు మండలం మహమ్మదాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి బాల సాహిత్య పుస్తకాలను బహుజన రచయిత డాక్టర్ చింతకుంట కిరణ్ కుమార్ అందజేశారు. మండల విద్యాధికారి ఆనంద్ చేతుల మీదుగా "బాల చెలిమి" మాసపత్రికలను పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చింతకుంట కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. బాల సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న బాల సాహితీవేత్తలు, విద్యార్థి కవులు, బాల రచయితలు రచించిన కవితలు, కథలు, బాలల చిత్రాలతో కూడిన పుస్తకాలను విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే అధ్యయనం చేయడం ద్వారా వారిలో సృజనాత్మకత పెంపొందుతుందని తెలిపారు. ఇంగ్లీష్ కాంప్లెక్స్ సమావేశాల సందర్భంగా పాఠశాలకు ఈ పుస్తకాలను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు వారి సృజనాత్మక ఆలోచనా శక్తిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాగోల్‌లో మహంకాళి అమ్మవారి ఆలయంలో ఘనంగా బోనాల పండుగ

- భక్తిశ్రద్ధలతో అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త..



**ఎల్బీనగర్, ఆగస్టు 30:** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నాగోల్‌లోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని శ్రీ మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కన్న గౌడ్, మహేందర్ గౌడ్, ఆర్య వైశ్య సంఘం నాయకులు అనిల్ కుమార్, ప్రవీణ్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎంపీ మల్లు రవి





- అలశీపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ,ఎస్,ఏ సంపత్ కుమార్
- పూర్ణకలశంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

**గద్వాల జిల్లా అలంపూర్, ఎర్రమన్ను బాలరాజు, 30- (నగర నిజం):** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ఆదివారం అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవితో పాటు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్‌కు ఆలయ కార్యనిర్వహణ అధికారి సురేందర్, వేద పండితులు, అర్చకులు పూర్ణకలశంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఎంపీ మల్లు రవి అలంపూర్ నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో ఎంపీ మల్లు రవి ఆత్మీయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్, అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వెంకటేష్‌తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

31 సోమవారం, ఆగస్టు 2026

## నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు





**గద్వాల, జిల్లా ఎర్రమన్ను బాలరాజు, 30- (నగర నిజం):** గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో శ్వేత--హనుమంతు దంపతుల నూతన గృహప్రవేశ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లేఖల అందజేత

- మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్





**వనపర్తి, జిల్లా ఎర్రమన్ను బాలరాజు, 30- (నగర నిజం):** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు నిర్మించుకోనున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లేఖలను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్‌ఎల్‌ఎన్ మాధవి ఆధ్వర్యంలో, 11వ వార్డు కౌన్సిలర్ జి.ఆర్. బ్రదర్స్ స్వాతి హరిబాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లేఖలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం అవుతుందని వారు పేర్కొన్నారు. 11వ వార్డులో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, సొంత ఇంటి కల నెరవేరేలా నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మిడిహట్టి బ్యారేజీ: మహారాష్ట్ర అంగీకారమే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్

- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి
- తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర అనుమతే లక్ష్యం



**హైద్రబాద్,నగరనిజం:** ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి వద్ద నిర్దేశిత ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వ అంగీకారం పొందడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్రాష్ట్ర చర్చల నేపథ్యంలో, ఆయన సచివాలయంలో ఉన్నత స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీని నిర్మిస్తే, ఎలాంటి భారీ లిఫ్టుల అవసరం లేకుండానే సుమారు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను గ్రావిటీ ద్వారా సహజ సిద్ధంగా సుందిళ్ల బ్యారేజీకి తరలించవచ్చని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, చట్టపరమైన అంశాలపై సమగ్రంగా చర్చించారు. బ్యారేజీ నిర్మాణం వల్ల చేకూరే ప్రయోజనాలు, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, గ్రావిటీ ద్వారా నీటి తరలింపునకు ఉన్న సాధ్యాసాధ్యాలపై విస్తృతంగా సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే, కేంద్రం చొరవతో ఇరు రాష్ట్రాల మధ్య అధికారిక చర్చలు ప్రారంభం కావడం ఒక సానుకూల పరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు విజయవంతం




**హైదరాబాద్, ఆగస్టు 30:** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 28, 29, 30 తేదీలలో నిర్వహించిన క్రీడా, ఫిట్‌నెస్ కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. భారత ప్రభుత్వం ప్రకటించిన "ఖేలేగా భారత్ - జీతేగా భారత్" నినాదానికి అనుగుణంగా ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి .రాష్ట్రంలోని 32 జిల్లాల కేంద్రాలతో పాటు హైదరాబాద్ నగరంలోని వివిధ క్రీడా మైదానాలు, స్టేడియంలలో నిర్వహించిన కార్యక్రమాల్లో యువ క్రీడాకారులు, విద్యార్థులు, క్రీడాభిమానులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కార్యక్రమాల నిర్వహణలో చురుకైన పాత్ర పోషించాయి. ఆగస్టు 28న భారత హాకీ దిగ్గజం, దేశ క్రీడా గర్వకారణమైన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని ఆయన సేవలను స్మరించడంతో పాటు క్రీడల ప్రాధాన్యం, క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యకర జీవన విధానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా "ఏక్ ఘంటా ఖేల్ కే మైదాన్ మేన్" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడా పోటీలతో పాటు "29 ఛాలెంజ్", "పాస్ ది బాల్ ఛాలెంజ్", "మీట్ ది ఛాంపియన్స్" వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మహిళలు, యువత, వృద్ధులు, దివ్యాంగులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. వేడుకల ముగింపు సందర్భంగా ఆగస్టు 30న "స్పెషల్ సండేస్ ఆన్ సైకిల్", రన్‌లు, వాక్‌థాన్‌లు నిర్వహించి ప్రజల్లో ఫిట్‌నెస్, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. శారీరక దృఢత్వం, ఆరోగ్య సంరక్షణ, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు మాట్లాడుతూ, యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించడం, ఆరోగ్యకర జీవన విధానాలను ప్రోత్సహించడం, ఫిట్ ఇండియా ఉద్యమాన్ని గ్రామీణ స్థాయికి విస్తరించడం లక్ష్యంగా మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన క్రీడా ఉత్సాహం తెలంగాణలో క్రీడా సంస్కృతి మరింత బలోపేతం కావడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

## ప్రపంచానికే ప్రళయం వచ్చినా.. ఈ దేశం తట్టుకుని నిలబడుతుంది!

- ప్రపంచ విపత్తులను తట్టుకునే దేశాల్లో ఆస్ట్రేలియా నంబర్ వన్
- గ్లోబల్ ఛాలెంజెస్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో వెల్లడి
- ద్వీప దేశం కావడం, ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి ప్రధాన బలాలు
- న్యూజిలాండ్, జపాన్, స్విట్జర్లాండ్, అర్జెంటీనాలు తర్వాతి స్థానాల్లో
- ఏ దేశానికీ పూర్తిస్థాయి భద్రత లేదని స్పష్టం చేసిన పరిశోధకులు



**హైద్రబాద్,నగరనిజం:** ప్రపంచవ్యాప్తంగా పెను విపత్తు సంభవించి, మానవ నాగరికతకే ముప్పు వాటిల్లితే ఏ దేశం తట్టుకోగలదు? ఈ ప్రశ్నకు సమాధానం కనుగొనేందుకు జర్మనీలోని హేగన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు ఒక విస్తృత అధ్యయనం చేపట్టారు. 'గ్లోబల్ ఛాలెంజెస్' అనే ప్రముఖ సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం, అలాంటి తీవ్రమైన విపత్తులను ఎదుర్కొని నిలబడగల అత్యంత స్థితిస్థాపకత కలిగిన దేశం ఆస్ట్రేలియా అని తేలింది. పరిశోధకులు ప్రపంచ విపత్తులను ప్రధానంగా మూడు రకాలుగా వర్గీకరించి విశ్లేషించారు. మొదటిది, భారీ అగ్నిపర్వతాల విస్ఫోటనం, గ్రహశకలాల దాడి లేదా అణు యుద్ధం వంటి వాటి వల్ల సూర్యరశ్మి భూమికి చేరకపోవడం. రెండోది, భయంకరమైన సైబర్ దాడులు, మహమ్మారులు లేదా భూ అయస్కాంత తుపానుల వల్ల విద్యుత్, రవాణా, ఆహార వ్యవస్థలు కుప్పకూలడం. మూడోది, ఖండాలను నాశనం చేసే స్థాయిలో ప్రాణనష్టం కలిగించే జీవసంబంధమైన ముప్పులు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ కీలకమైన వ్యవస్థలను కాపాడుకుంటూ మానవ మనుగడను కొనసాగించగల సామర్థ్యం ఆస్ట్రేలియాకే ఎక్కువగా ఉందని ఈ అధ్యయనం పేర్కొంది.

### ఆస్ట్రేలియాకే ఎందుకంత శక్తి?

ఆస్ట్రేలియా పలు కారణాల వల్ల ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచింది. ఇది ఒక ద్వీప ఖండం కావడం వల్ల విపత్తు సమయంలో బయటి ప్రపంచంతో సంబంధాలను సులభంగా తెంచుకుని, తనను తాను కాపాడుకోగలదు. ఆహార ఉత్పత్తిలో దాదాపు స్వయం సమృద్ధి, బలమైన పారిశ్రామిక, మైనింగ్ రంగం, ఆర్థిక స్థిరత్వం, సుస్థిరమైన ప్రజాస్వామ్య పాలన వంటివి ఆ దేశానికి ప్రధాన బలాలుగా ఉన్నాయి. "భూమిపై అత్యంత స్థితిస్థాపకత కలిగిన ప్రదేశం ఆస్ట్రేలియా. అది ఒక ద్వీపం కావడం వల్ల తనను తాను వేరుచేసుకోగలదు. విపత్తుల్లో చిక్కుకునే ఇతర దేశాల ప్రభావం దీనిపై పడదు. ఆస్ట్రేలియాతో సరిహద్దులు పంచుకునే దేశాలేవీ లేవు. అక్కడ ఆహార ఉత్పత్తి చాలా ఎక్కువ, దేశీయంగా బలమైన పరిశ్రమలున్నాయి" అని ఈ పరిశోధన బృందానికి నేతృత్వం వహించిన ఫ్లోరియన్ ఉల్రిచ్ జెన్ వివరించారు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా తర్వాత న్యూజిలాండ్, జపాన్, స్విట్జర్లాండ్, అర్జెంటీనా దేశాలు నిలిచాయి. అయితే, స్విట్జర్లాండ్ మినహా మిగతా దేశాలకు సునామీలు, స్థానిక అగ్నిపర్వతాల నుంచి ముప్పు పొంచి ఉందని పరిశోధకులు తెలిపారు. అయితే, ఏ దేశానికీ సంపూర్ణ భద్రత లేదని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. ఇంధనం, మందులు, ఎరువుల వంటి కొన్ని అత్యవసరాల కోసం ఆస్ట్రేలియా కూడా అంతర్జాతీయ వాణిజ్యంపైనే ఆధారపడి ఉంది. ఈ అధ్యయనం కేవలం ఇతర దేశాలతో పోలిస్తే ఆస్ట్రేలియాకు ఉన్న సాపేక్ష భద్రతను మాత్రమే సూచిస్తుందని, నిజమైన ప్రపంచ విపత్తు సంభవిస్తే దాని ప్రభావం తీవ్రంగానే

## కావేరమ్మపేట బంగారు మైసమ్మ, పాత బజార్ కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, ఎర్రమన్ను బాలరాజు, 30- (నగర నిజం):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో నిర్వహించిన బంగారు మైసమ్మ, పాత బజార్‌లో నిర్వహించిన కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాల్లో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, జడ్చర్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఆయా ప్రాంతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఉత్సవాలు సందడిగా సాగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కాన్పు, ఇద్దరు శిశువులు..

- శిశువులు 'జన్మతః తోబుట్టువులు' కాదని కోర్టు స్పష్టీకరణ

**హైద్రబాద్,నగరనిజం:** ఆస్ట్రేలియాలో వైద్య, న్యాయ రంగాలను ఆశ్చర్యపరిచిన ఓ వింత ఘటన వెలుగులోకి వచ్చింది. ఒకే మహిళ ఒకే కాన్పులో ఇద్దరు శిశువులకు జన్మనిచ్చింది. అయితే, ఆ ఇద్దరు పిల్లల తల్లిదండ్రులు వేర్వేరు కావడం ఈ కథలో అసలు విశేషం. ఈ అసాధారణ ఉదంతం క్విన్స్‌లాండ్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, క్విన్స్‌లాండ్‌కు చెందిన 27 ఏళ్ల మహిళ (డీజెడ్), అప్పటికే ఐదుగురు పిల్లల తల్లి. గర్భాశయం లేని కారణంగా పిల్లలు కనలేని మరో జంట (బీఎన్‌జే, డీఆర్‌జే) కోసం ఆమె సరోగసీ ద్వారా బిడ్డను కనడానికి ముందుకొచ్చింది. ఒప్పందం ప్రకారం 2025 ఏప్రిల్‌లో వైద్యులు ఆ జంటకు చెందిన పిండాన్ని సరోగేట్ తల్లి గర్భంలోకి ప్రవేశపెట్టారు. అయితే, సరిగ్గా అదే సమయంలో ఆమె తన భర్తతో సహజంగా కూడా గర్భం దాల్చింది. కొన్ని వారాల తర్వాత నిర్వహించిన అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లో ఆమె గర్భంలో రెండు పిండాలు పెరుగుతున్నట్లు వైద్యులు గుర్తించారు. జన్యు పరీక్షలు చేయగా అసలు విషయం బయటపడింది. ఆ ఇద్దరిలో ఒకరు (అమ్మాయి) సరోగసీ కోరిన జంటకు చెందిన బిడ్డ కాగా, మరొకరు (అబ్బాయి) సరోగేట్ తల్లి, ఆమె భర్తకు చెందిన సొంత బిడ్డ అని తేలింది. 2025 నవంబర్‌లో ఆమె సిజేరియన్ ద్వారా ఒకేసారి ఇద్దరు శిశువులకు జన్మనిచ్చింది. ఈ ఘటనతో చట్టపరమైన చిక్కులు తలెత్తాయి.

# గణేష్ నగర్ కాలనీలో ఘనంగా బోనాల వేడుకలు







- కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనం సమర్పించిన దావనూరి మమత

**ఎల్బీనగర్, ఆగస్టు 30 :** నాగోల్ గణేష్ నగర్ కాలనీలో నిర్వహించిన బోనాల వేడుకల్లో బీజేపీ నాగోల్ డివిజన్ ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ దావనూరి మమత కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి నైవేద్యం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ప్రార్థించారు. కాలనీలో బోనాల పండుగను పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.

# పాలేరుకు సాగర్ వాటర్

మెయిన్ పేజీ తరువాయి

వద్ద నీటిమట్టం ఉంది. ఆదివారం ఉదయం నాటికి రెండు అడుగులు పెరిగి 17 అడుగులకు చేరింది. ఇలాగే మరో మూడు రోజులు నీటి విడుదల కొనసాగితే 23అడుగులకు నీటిమట్టం చేరి నిండుకుండను తలపించే అవకాశం ఉంది. అదే జరిగితే మరో మూడు నెలల వరకు మూడు జిల్లాలకు తాగునీటికి ఎలాంటి ఢోకా లేదు.

**తాగునీటి అవసరాలు తీర్చడానికే..**

ఎలినోన్ ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు తలెత్తాయి. దీంతో ఈ ఏడాది చెప్పుకోదగిన సరైనా వర్షం ఇప్పటి వరకు కురవలేదు. వరదలు వచ్చిన దాఖలాలు లేవు. దీంతో కరువు పరిస్థితులు కండ్ల ముందే కనిపిస్తున్నాయి. అయితే కృష్ణ ప్రాంతం ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో కృష్ణా బేసిన్ ల్లోకి భారీగా వరదలు వచ్చి చేరాయి. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జున సాగర్ కు కొంత నీటిని విడుదల చేసిన అధికారులు, ఆ నీటిని పొదుపుగా తాగునీటి అవసరాల కోసం వినియోగించాలని నిర్ణయించారు. ఈ మేరకు విడతల వారిగా సాగర్ ఎడమ, కుడికాలువలకు నీటిని విడుదల చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రభుత్వం ఆదేశాల మేరకు తాగునీటి అవసరాల కోసం నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేశారు.

**మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటికి..**

పాలేరు జలాశయంకు సాగర్ నీరు వస్తుండగా, ఆ నీటిని చాలా జాగ్రత్తగా పొదుపుగా వినియోగించుకునేందుకు ఎన్ఎస్పీ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు ప్లాన్ చేస్తున్నారు. పాలేరు జలాశయం ను ఖమ్మం, సూర్యాపేట, వరంగల్ జిల్లాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా పంచాయతీలకు, గ్రామాలకు తాగునీటిని అందిస్తున్నారు. జలాశయం లోకి వచ్చిన నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని అధికారులు ఆలోచన చేస్తున్నారు. ఈ వాటర్ ను తాగునీటి అవసరాల కోసం ఉపయోగిస్తామని ఎన్ఎస్పీ సీఈ మంగళం వెంకటేశ్వర్లు విజయక్రాంతికి తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సాగు పంటలకు ఉపయోగించబోమని తెల్చి చెప్పారు.

**రైతులను ఊరిస్తున్న వాటర్ విడుదల..**

ఒక వైపు వర్షాలు రాకా, వరదలు లేక చెరువులు, జలాశయం ఎండుముఖం పడితుంటే.. మరో వైపు రైతులు బావులు, బోర్లు, చెరువులు, కాలువల కిందా వరి పంటలను సాగు చేశారు. పాలేరు జలాశయం లోతట్టు, ఎగువ ప్రాంతాల్లో రైతులు ముమ్మరంగా వరి నాట్లు వేశారు. గత 20 రోజులుగా ఎలాంటి వర్షం కురవకపోవడంతో రైతులు నిరాశలో ఉండిపోయారు. ఈ దశలో నాగార్జున సాగర్ నుంచి పాలేరు జలాశయం కు నీటిని విడుదల చేస్తుండటం రైతులకు ఊరటనిచ్చే అంశమే. అయితే పాలేరు జలాశయం నిండటం వల్ల భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉంది. అలాగే తాగునీటి అవసరాలకు పాలేరు పెద్ద కాలువ విడుదల చేస్తే భూగర్భ జలాలు పెరగడంతో పాటు బోర్లు, బావుల్లో నీళ్ళు పెరిగే అవకాశం ఉంది. ఫలితంగా సాగు చేసిన వరి పంటలు పండుతాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే అయినప్పటికి నీటిపారుదల శాఖ అధికా రులు మాత్రం రైతులకు షాక్ ఇచ్చే ప్రకటనలు చేస్తున్నారు. కేవలం మూడు జిల్లాలకు తాగునీటి అవసరాలకు మాత్రమే నీటిని విడుదల చేస్తామని చెబుతున్నారు. ఏదేమైనప్పటికీ పాలేరు జలాశయం కు కృష్ణమ్మ నీళ్ళు రావడం సంతోషకర విషయమే..

# నేడే మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

## పుట్టిన రోజు సందర్భంగా మేఘా రక్త దాన కార్యక్రమం



వీపనగండ్ల.ఆగస్టు.30 (నగర నిజం)మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో ఉన్న తెలంగాణ స్తూపం దగ్గర సోమవారం నాడు. కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల కమిటీ,మరియు వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు,రక్త దానం శిబిరాన్ని ఘనంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసిన అనంతరం వేడుకల్లో పాల్గొనే బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు,యువకులు,హర్షన్న అభిమానులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని కోరారు మీరు చేసే రక్తదానంతో ఎంతోమంది ప్రాణాలను నిలుపుతుందన్నారు అందుకు ప్రతి ఒక్కరు జన్మదిన వేడుకలకు భారీగా తరలివచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కోరారు.

# ప్రొఫెసర్లు, ఫిజికల్ డైరెక్టర్లకు మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్స్ అవార్డులు

**ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు**

**క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం - మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్**






హైదరాబాద్, ఆగస్టు 30: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని పద్మభూషణ్ పురస్కార గ్రహీత, దిగ్గజ ఒలింపిక్ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని స్మరించుకుంటూ తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని ప్రెస్ క్లబ్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రొఫెసర్లు, ఫిజికల్ డైరెక్టర్లకు మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్స్ అవార్డులు-2026 ప్రదానం చేశారు.

**క్రీడల్లో తెలంగాణను అగ్రగామిగా తీర్చిదిద్దాలి**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ క్రీడాకారులు, ఫిజికల్ డైరెక్టర్లు సమన్వయంతో పనిచేసి క్రీడా రంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. క్రీడల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాయని తెలిపారు.

**ఆరోగ్యకరమైన సమాజానికి క్రీడలు కీలకం**

మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్ మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. నేటి జీవన విధానంలో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. యువత క్రీడలను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.

**డా. కె. అనితకు అవార్డు**

ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్‌నగర్ ఫిజికల్ డైరెక్టర్, నేషనల్ వాలీబాల్ ప్లేయర్, క్వాలిఫైడ్ వాలీబాల్ కోచ్ డా. కరిగా అనితకు మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్స్ అవార్డు--2026 ప్రదానం చేశారు. డా. అనిత ఎం.ఏ., ఎం.పి.ఇడి., ఎన్ఐఎస్ డిప్లొమా ఇన్ వాలీబాల్, ఎస్ఈటీ, పీహెచ్.డి వంటి విద్యార్హతలతో పాటు వాలీబాల్ క్రీడాకారిణిగా, కోచ్‌గా సేవలందిస్తున్నారు.

**పలువురికి ఎక్సలెన్స్ అవార్డులు**

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బి. సురేష్ కుమార్, డా. కె. అనిత, డా. సి. సందీప్ రెడ్డి, డా. బట్టు వెంకన్న, డా. బి.ఆర్. నేత, డా. పుంజాల సుప్రియ, డా. ఎ. సిద్ధార్థ, డా. ఆర్. మురళి, మేజర్ డి. జయసుధ, మేజర్ కె.ఎ. శివప్రసాద్, పోటెల్ శ్రీనివాస్ యాదవ్ తదితరులకు మేజర్ ధ్యాన్ చంద్ ఎక్సలెన్స్ అవార్డులు-2026 అందజేశారు.

**పలువురు ప్రముఖుల హాజరు**

ఈ కార్యక్రమంలో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాధుల మధుసూదన్, జంట నగరాల శ్రీ గుజరాతీ బ్రహ్మ సమాజ్ అధ్యక్షుడు తరుణ్ కుమార్ మెహతా, తెలంగాణ మేధావుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డా. రాజ్ నారాయణ్ ముదిరాజ్, కార్యదర్శి డా. మహమ్మద్ అక్తర్ అలీ, ముఖ్య సమన్వయకర్త డా. రవితేజ, సంస్థాగత సమన్వయకర్తలు జి. వేణుగోపాల్, కె. రవీందర్, సూర్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ సేవలను స్మరించుకుని, క్రీడల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.







# పర్యావరణ సవాళ్లకు ఏఐ సాంకేతికతతో పరిష్కారం

మెయిన్ పేజీ తరువాయి

సందర్భంగా సుశాంత్ గాదే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ సమతుల్యతలో ఏఐ సాంకేతికతకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. స్మార్ట్ మానిటరింగ్, ఇంటెలిజెంట్ సొల్యూషన్స్ ద్వారా పర్యావరణ సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలు అందించవచ్చన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు నూతన నైపుణ్యాలను అలవర్చుకొని సుస్థిర భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. తరగతి గది విద్యకే పరిమితం కాకుండా పారిశ్రామిక రంగంలో వస్తున్న మార్పులు, అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

**విద్యార్థి దశ నుంచే కెరీర్ వ్యూహాలు**

ఐటీ రంగంలో ప్లేస్‌మెంట్స్ సాధించేందుకు విద్యార్థులు విద్యార్థి దశ నుంచే స్పష్టమైన కెరీర్ వ్యూహాలను రూపొందించుకోవాలని ఆటోమేటిక్ డేటా ప్రాసెసింగ్ (ఏడీపీ) సంస్థ సీనియర్ ప్రిన్సిపల్ అప్లికేషన్ డెవలపర్ వెంకట ఇన్నమూరి సూచించారు. 'ఫ్రమ్ క్లాస్‌రూమ్ టు కెరీర్' అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ రంగంలో అవకాశాలు పొందాలంటే ఐటీ పరిశ్రమ అంచనాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. విద్యతో పాటు ఆచరణాత్మక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా మెరుగైన కెరీర్‌ను నిర్మించుకోవచ్చని తెలిపారు. ఈ ప్రత్యేక సెషన్లలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మహిళా ఉపాధ్యక్షురాలిగా పానుగుల్ల సుజాత

**నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరణ**

**బీసీ మహిళల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తానని వెల్లడి**



ఎల్బీనగర్, ఆగస్టు 30 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పానుగుల్ల సుజాతను తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. బీసీ వర్గాల అభ్యున్నతితో పాటు మహిళల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని సంఘం నాయకులు తెలిపారు. బీసీ మహిళలను మరింతగా సంఘటితం చేసి, వారి హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**మహిళల సమస్యలపై ప్రత్యేక దృష్టి**

బాధ్యతలు స్వీకరించిన పానుగుల్ల సుజాత మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ రంగాల్లో బీసీ మహిళలకు సముచిత అవకాశాలు కల్పించే దిశగా పనిచేస్తానని తెలిపారు.

**సంఘం బలోపేతానికి కృషి**

బీసీ సంక్షేమ సంఘాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని సుజాత పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బీసీ మహిళలను కలుపుకుని వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ బీసీ సమాజ సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు.

# కల్వకుర్తిలో నేడు బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సమావేశం



కల్వకుర్తి, ఎర్రమన్ను బాలరాజు, ఆగస్టు 30 (నగర నిజం):లిభారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పార్టీ శ్రేణులకు ఇచ్చిన పిలుపు మేరకు కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రత్యేక సమన్వయ కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తెలిపారు. సెప్టెంబర్ 2 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న 'కాంగ్రెస్ మోసాలపై -- కాంగ్రెస్ బాకీ కార్డు'కార్యక్రమానికి సంబంధించి నియోజకవర్గంలో చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవసరమైన దిశానిర్దేశం చేయనున్నారు. కడ్తాల్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని బీఆర్ఎస్ కల్వకుర్తి నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కోరారు.

# ఘనంగా నిర్వహించిన శ్రీశ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర

**పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.**









మెదక్ జిల్లా (నగర నిజం నర్సాపూర్ నియోజకవర్గ ప్రతినిధి) ఆగస్టు 30.మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ఘనంగా శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఘనంగా నిర్వహిస్తున్న పాలకమండలి సభ్యులు పాల్గొన్న వాలంటరీలు పాల్గొన్నారు. బోనాల ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛన సంఘటన జరగకుండా చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి 2 ఎస్సై బిఖ్య నాయక్ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా మహంకాళి అమ్మవారి ని దర్శించుకున్న నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, శివంపేట కల్లూరి హరికృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ అమ్మవారు అందరిని సన్నగా చూసుకోవాలని అమ్మవారి దయ అందరిపై ఉండాలని గ్రామం తోపాటు రాష్ట్రంలో అభివృద్ధి చెందాలని ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అలాగే పాడిపంటలతో ప్రజల సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాల పండుగకు పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు. యూత్ వారి ఆధ్వర్యంలో ఫలహారం బండ్ల ఊరేగింపు అట్టహాసంగా జరిగాయి.

# బలిజగూడలో ఆధ్యాత్మిక శోభ

**నూతన రాతి ఆలయంలో అభయాంజనేయ స్వామి ప్రతిష్ఠ**

**మూడు రోజుల పాటు కొనసాగిన ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్ఛారణలు**




అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్టు 30: బలిజగూడ గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి రాతి గుడిలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజుల పాటు మహాగణపతి, సుబ్రహ్మణ్య స్వామి, నాగదేవతలతో పాటు అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రతిష్ఠ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హోమాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు తదితర కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. స్వామివారిని దర్శించుకునేందుకు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

### దాతల సహకారంతో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం

ఈ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని దాతలు సోనహాలి శివప్రసాద్--విశాల, నేతికన్ల వినోద్ కుమార్--శైలజ సహకారంతో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉప్పు మాధవి--నవీన్ కుమార్, ఉప సర్పంచ్ ఉప్పు నరేష్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

### భక్తిశ్రద్ధలతో పూజలు

మూడు రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. గ్రామంలో శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠతో నూతన ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాలు ప్రతీక

**కుటుంబ సమేతంగా పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగస్వామి గౌడ్**




ఎల్బీనగర్, ఆగస్టు 30: బోనాల పండుగ వేడుకలు సంస్థాన్ నారాయణపురం గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించడంతో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను అలంకరించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా "బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగస్వామి గౌడ్" కుటుంబ సమేతంగా బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.

### తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు ప్రతీకగా నిలుస్తుందని లింగస్వామి గౌడ్ పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న పండుగ సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో పండుగను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. బోనాల వేడుకల్లో గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

# ఘనంగా సోనమైన నాగలక్ష్మి యాదగిరి ముదిరాజ్ వివాహ వార్షికోత్సవం

**కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు**



ఎల్బీనగర్, ఆగస్టు 30: ఫ్రూట్ మార్కెట్ మాజీ డైరెక్టర్ సోనమైన నాగలక్ష్మి యాదగిరి ముదిరాజ్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, బంధువులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపాల్ ముదిరాజ్, అమలకొండ యాదగిరి, గోకుల సరోజ, అనిత తదితరులు పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. అలాగే కార్యకర్తలు, కాలనీవాసులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని సోనమైన నాగలక్ష్మి యాదగిరి ముదిరాజ్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని వివాహ వార్షికోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# తాండూర్‌లో బీజేపీ బలోపేతమే లక్ష్యం

**వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా రమేష్ కుమార్ బాధ్యతల స్వీకారం**

**తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం: కిషన్ రెడ్డి**

**గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి**




నగర నిజం తాండూర్ ప్రతినిధి ఆగస్టు 30 :వికారాబాద్ జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా యు. రమేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం తాండూర్‌లోని వీరశైవ ఫంక్షన్ హాల్‌లో బాధ్యతల స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతమ్ రావు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు.తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు సమష్టిగా పనిచేసి పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.యూ. రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని, వికారాబాద్ జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోతాన్ పల్లిలో గజ్వేల్ మెగా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**గ్రామ సర్పంచి కవ్వం మాధవరెడ్డి**



మెదక్ జిల్లా (నగర నిజం నర్సాపూర్ నియోజకవర్గ ప్రతినిధి) ఆగస్టు 30మాసాయిపేట మండల కేంద్రంలోని పోతాన్ పల్లి గ్రామంలో గజ్వేల్ మెగా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ అశ్విన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో కంటికి సంబంధించిన వ్యాధులతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి, బాధితులకు తగిన సూచనలు, మందులు అందజేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కవ్వం మాధవరెడ్డి, మాజీ సర్పంచి కారింగుల రాంరెడ్డి, ఉప సర్పంచ్ స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల మధుసూదన్ రెడ్డి, బాలసాయి హరిప్రసాద్, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీపుల్ పహాడ్‌లో ఘనంగా ముత్యాలమ్మ, పోచమ్మ బోనాలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించిన భక్తులు**

**కుటుంబ సమేతంగా పాల్గొన్న కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధనరాజ్ గౌడ్**



హైదరాబాద్, ఆగస్టు 30: మండలంలోని పీపుల్ పహాడ్ గ్రామంలో ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయాల బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల సందర్భంగా ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించి అమ్మవార్లను కొలిచారు. ఈ సందర్భంగా "డాక్టర్స్ కాలనీ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నల్లెంకి ధనరాజ్ గౌడ్" కుటుంబ సమేతంగా బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. గ్రామ ప్రజలు, భక్తులు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవార్లను ప్రార్థించారు.

### కుటుంబ సభ్యులతో కలిసి పూజలు

బోనాల వేడుకల్లో నల్లెంకి పద్మజ, నల్లెంకి భార్గవ్ గౌడ్, అంతటి బాలమణి, తోర్పునూరి మంజుల, నల్లెంకి జ్యోతి తదితరులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను గ్రామ ప్రజలు ఐకమత్యంతో నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు. బోనాల వేడుకలతో పీపుల్ పహాడ్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# విద్యార్థులకు అండగా సత్య సాగర మాణిక్యాంబ కాపు ఛారిటబుల్ ట్రస్ట్

**22 మంది విద్యార్థులకు రూ.10 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు**

**వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 18 నెలలుగా ఆర్థిక సహాయం**



ఎల్.బి.నగర్, ఆగస్టు 30: ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని వనస్థలిపురం కాపు భవన్‌లో సత్య సాగర మాణిక్యాంబ కాపు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ బొలిశెట్టి నరసింహారావు (తాతాలు) ఆధ్వర్యంలో దాదాపు 22 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లు అందజేశారు. వీరిలో 17 మంది కాపు విద్యార్థులు, ఐదుగురు ఇతర విద్యార్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో బొలిశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం వారి ఉన్నత విద్య, భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లతో పాటు సమాజంలోని వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కూడా ట్రస్ట్ అండగా నిలుస్తోందని సుధీర్ రెడ్డి తెలిపారు. గత 18 నెలలుగా దాదాపు 75 మందికి ఒక్కొక్కరికి రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయమన్నారు. అవసరాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించడం అభినందనీయమని ప్రశంసించారు. వనస్థలిపురంలోని కాపు భవన్ అభివృద్ధి పనులకు ట్రస్ట్ తరఫున రూ.12 లక్షలు అందించడం కూడా హర్షణీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్య, సామాజిక సేవ, ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలను మరింత విస్తృతం చేసి సమాజంలోని పేద, అవసరాల్లో ఉన్న వర్గాలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖరరెడ్డి, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సుబ్బారాయన్, ట్రస్ట్ సభ్యులు రామారావు, తోట వెంకటేశ్వర్లు, తూము నాగభూషణం, నారాయణమూర్తి, రుద్ర శ్రీనివాస్, సూరిబాబు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# తారమతి పేట్‌లో ఘనంగా బోనాల వేడుకలు







అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 30 (నగర నిజం) : రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని తారమతి పేట్ గ్రామంలో ఆదివారం బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామదేవతలైన మహంకాళి అమ్మవారు, పోచమ్మ అమ్మవారు, బీరప్ప స్వామివారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలు ఎత్తుకుని అమ్మవార్లకు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గ్రామదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల సందర్భంగా ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామంలోని మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు తయారు చేసి ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవార్లకు సమర్పించారు. డప్పు చప్పుళ్లు, భక్తుల నినాదాలతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్, అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ మూల అశోక్ గౌడ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో బోనాల పండుగను ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని, ప్రజలంతా ఐక్యంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అమ్మవారి కృప ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు, మహిళలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.









# 2బీహెచ్‌కే ఇళ్లు ఇచ్చారు... కానీ విద్య, వైద్యం ఎక్కడ?

### పేదల కాలనీలో మౌలిక సదుపాయాల కొరతపై వరకాంతం నవీన్‌రెడ్డి ప్రశ్న

పెదఅంబర్‌పేట, ఆగస్టు 30 (నగర నిజం): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 2బీహెచ్‌కే పథకం ద్వారా పేద కుటుంబాలకు ఇళ్లు కేటాయించి అందించడం అభినందనీయమని, అయితే ఇళ్లు ఇచ్చినంత మాత్రాన పేద కుటుంబాల జీవితం పూర్తయినట్లు కాదని వరకాంతం నవీన్‌రెడ్డి అన్నారు. ఇళ్లతో పాటు విద్య, వైద్యం, తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం వంటి కనీస మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించాలని ఆయన కోరారు. తట్టిఅన్నారం 2బీహెచ్‌కే కాలనీ, పెదఅంబర్‌పేట, వార్డు నంబర్ 52, నాగోల్ సర్కిల్ పరిధిలోని ఈ కాలనీలో మొత్తం 1,268 ఫ్లాట్లు ఉన్నాయని తెలిపారు. ఇక్కడ సుమారు 500 మంది పిల్లలు ఉన్నప్పటికీ, వారికి అందుబాటులో విద్యా సౌకర్యాలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. సమీపంలో పాఠశాల లేకపోతే పేద తల్లిదండ్రులు తమ పిల్లలను ఎలా చదివించగలరని ప్రశ్నించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. పేదలకు ఇళ్లు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతలో ఒక భాగమేనని, ఆ ఇళ్లలో ప్రజలు గౌరవంగా, సురక్షితంగా జీవించేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని పేర్కొన్నారు. 1,268 కుటుంబాలకు ఇళ్లు అందించిన ప్రభుత్వం వారి పిల్లల విద్య, కుటుంబాల వైద్య అవసరాల కోసం పూర్తి స్థాయి సదుపాయాలను ఎప్పుడు కల్పిస్తుందని వరకాంతం నవీన్‌రెడ్డి ప్రశ్నించారు. ఇది రాజకీయ విమర్శ కాదని, పేద ప్రజల జీవన హక్కులకు సంబంధించిన ప్రజా ప్రశ్న అని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి థర్టీన్నారం 2బీహెచ్‌కే కాలనీలో తక్షణమే పాఠశాల, వైద్య సదుపాయాలతో పాటు అవసరమైన ఇతర మౌలిక వసతులను కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# హయత్‌నగర్‌లో నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

హయత్‌నగర్, ఆగస్టు 30 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో హయత్‌నగర్ డిపో పరిధిలో సోమవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. హయత్‌నగర్ 1, 2 డిపోలకు సంబంధించిన ప్రయాణికులు, ప్రజలు తమ సమస్యలు, సూచనలు, ఫిర్యాదులను నేరుగా డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. హయత్‌నగర్ డిపో పరిధిలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సలహాలు, సూచనలు తెలియజేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు. ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి సంబంధించి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రజలు 9959226138 నంబర్‌లో ఫోన్ నంబర్ ద్వారా తమ సమస్యలను తెలియజేయవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే 9959226419నంబర్‌లో హయత్ నగర్-2 డిపోకు సంబంధించిన సమాచారాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# కుంట్లూరులో శ్రీ ఆంజనేయ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



హయత్‌నగర్, కుంట్లూర్,ఆగస్టు 30 (నగర నిజం):కుంట్లూరు--పసుమాముల ప్రధాన రోడ్డులోని నారాయణ బాలికల క్యాంపస్ సమీపంలో శ్రీ ఆంజనేయ ఫిల్లింగ్ స్టేషన్ గ్రాండ్ ఓపెనింగ్ ఘనంగా జరిగింది. నయారా ఎనర్జీ--ఏజిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ఇంధన కేంద్రాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, స్థానికులు హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... కుంట్లూరు, పసుమాముల, హయత్‌నగర్ పరిసర ప్రాంతాల్లో పెరుగుతున్న వాహనాల రాకపోకలకు అనుగుణంగా నూతన ఫిల్లింగ్ స్టేషన్ అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. వాహనదారులకు నాణ్యమైన ఇంధనాన్ని అందించడంతో పాటు మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు మాట్లాడుతూ.... వాహనదారుల సౌకర్యార్థం ఫిల్లింగ్ స్టేషన్‌లో పెట్రోల్, డీజిల్‌తో పాటు ఎల్‌పీజీ, ఉచిత గాలి, నైట్రోజన్ వంటి పలు సదుపాయాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కుంట్లూరు, పసుమాముల, హయత్‌నగర్ పరిసర ప్రాంతాల వాహనదారులకు ఇంధన అవసరాలు తీర్చుకునేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, నాయకులు, సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కోహెడ, ఇబ్రహీంపట్నం గ్రామంలో ఘనంగా బోనాల వేడుకలు





ఇబ్రహీంపట్నం, ఆగస్టు 30 (నగర నిజం): ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కోహెడ ఇబ్రహీంపట్నం గ్రామంలో బోనాల వేడుకలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామదేవతలకు మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను అందంగా అలంకరించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. డప్పుల మోతలు, భక్తిగీతాలు, అమ్మవారి నామస్మరణతో గ్రామ వీధులు మార్మోగాయి. పోతురాజుల విన్యాసాలు, భక్తుల సందడి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని, గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు ఐక్యంగా బోనాల వేడుకలను నిర్వహించడంతో పండుగ శోభ సంతరించుకుంది.



# విద్యా కార్యక్రమాల అమలుపై నెలవారీ సమీక్ష



రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 30 (నగర నిజం): రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో శనివారం విద్యా కార్యక్రమాల అమలుపై నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న వివిధ విద్యా కార్యక్రమాల పురోగతి, వాటి అమలు తీరుపై అధికారులు సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో ముఖ్యంగా పునాది అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం (ఎఫ్‌ఎల్‌ఎన్), ఎల్‌ఐపీ, ఏఎక్స్‌ఎల్, అకడమిక్ ప్యానెల్ తనిఖీ బృందాల ద్వారా నిర్వహిస్తున్న పాఠశాలల తనిఖీలు, ప్రీ-ప్రైమరీ విద్యకు సంబంధించిన అంశాలపై చర్చించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను మెరుగుపరచడం, విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన విద్యా సహకారం అందించాలని అధికారులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా బోధనను కొనసాగిస్తూ, విద్యా కార్యక్రమాల లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు, వివిధ మండలాల మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓలు), కాంప్లెక్స్ హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.